# కర్నూలు | నంద్యాల వార్త

6 ఆగస్టు 2025 బుధవారం పేజీలు 4


## టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి.. సాధ్యం..!

**గోనెగండ్ల, ఆగస్టు, 5, ప్రభాతవార్త**

టీడీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే డా. బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామాలలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు గ్రామాలలో రూ.15లక్షలతో వేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. జలజీవన్‌మిషన్ ఫథకం ద్వార వేసుకున్న పైప్‌లైన్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం గ్రామాంలో ఇంటింటికి తిరిగి టీడీపీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎంవీఎస్ స్కీం కింద రూ.19.5కోట్లుతో 14గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో కూడా జలజీవన్‌మిషన్‌తో తాగునీటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామాభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కిందరూ.13వేలు అందించామని, ఆర్‌టీసీ ద్వార మహిళలకు ఉచిత బస్సును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65 కోట్లతో సీసీరోడ్డు, డ్రైనేజి



ఏర్పాటు చేశారని తెలిపారు. ఆర్‌డీఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్ లో సీఎం ఆర్‌డీఎస్ కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, నాగరాజు, అబ్దుల్, చిన్ననేలటూరు నాగన్న, ఐరన్‌బండ మాభాషా, రాంపురం రఫిక్. టీడీపీ నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

**ఆదోని ఆగస్టు05 ప్రభాతవార్త**

ఆదోని పట్టణ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతమైన రాయనగర్ కాలనీలను మున్సిపల్, రెవిన్యూ అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. పట్టణం లోని వివిధ ప్రాంతాలను పరిశీలించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకొని నీటి నిల్వలు తొలగించేలా మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా స్థానిక అధికారులను సంప్రదించి సహాయం పొందాలని ఆయన సూచించారు. పట్టణంలో డ్రైనేజ్, కాల్వల శుభ్రత, వర్షపు నీటి పారుదల పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అధిక వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలన్నారు. వారికి అవసరమైన పునరావాస అందించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఉప తాసిల్దార్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలపై.. ప్రత్యేక దృష్టి..!

**ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ లకు భూమి పూజ : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







**కర్నూలు, ఆగస్టు 05, ప్రభాతవార్త :**

జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలంలోని కాల్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ లకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత భూమి పూజ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ నిధులను వినియోగించి తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.. కాల్వ గ్రామంలో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ కింద కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో 90 కిలో లీటర్లు, 40 కిలో లీటర్లు కెపాసిటీ కలిగిన రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను నిర్మించడం జరుగుతోందన్నారు..ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి కాల్వ గ్రామ ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమానికి, జిల్లాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. కాల్వ గ్రామ ప్రజలు ట్యాంక్ ఏర్పాటుకు హర్షం వ్యక్తం చేస్తూ పాణ్యం ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.. ముందుగా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ లు కాల్వ గ్రామంలో ఉన్న కోనేటి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం టిటిడి బోర్డు మెంబర్ అక్కడే ఉన్న కోనేరు ను చూపించి, కోనేరు లో నీటిని నింపి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు..కోనేరు అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు మండల స్పెషల్ అధికారి మరియు డ్వామా పిడి వెంకటరమణయ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ అమల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థారంపై దాడులు

- 400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం
- 15 లీటర్ల నాటుసారా స్వాధీనం
- ఎక్సైజ్ సీఐ సైదుల్



**ఆదోనిటౌన్, ఆగస్టు05, ప్రభాతవార్త;**

నాటుసారా తయారు చేసినా, అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని, పీడీ యాక్టు ద్వారా జిల్లా బహిష్కరణ చేయిస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. మంగళవారం నవోదయం 2.0లో భాగంగా ఆదోని పట్టణంలోని రణమండల కొండల్లో నాటుసారా స్థావరంపై ఎక్సైజ్ పోలీసులు దాడుల చేశారు. ఈ దాడుల్లో 400 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసి, 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆదోని పట్టణంలోని బోయగేరికి చెందిన బోయ వీరేష్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, కర్ణాటక మద్యం అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎన్ని కేసులు నమోదు చేసినా మార్పు రాకపోతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

## అమ్మ పాలు..అమృత సంజీవని..!

- తల్లిపాలు వలన బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు..
- జిల్లాలో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు..
- ఆగస్టు 7 వరకు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సదస్సులు..



"తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం.. బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు, విటమిన్లు వంటిపోషకాలన్నీ తల్లిపాలల్లో సమతూకంలో ఉంటాయి.. ముఖ్యంగా నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం..అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7వ తేది వరకు ర్రాష ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు.. ప్రస్తుత ఆధునిక శ్త్రా స సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేక పోయింది.. అందుకే తల్లిపాల విశిష్టతను వివరిస్తూ్త్రసీ, శిశు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి నగరాల వరకు ఆయా ప్రాంతాల్లో తల్లులకు తల్లిపాల ఆవశ్యకత తెలియజేస్తూర్యాలీలు, అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాలను చేపడుతోంది"..

**కోసిగి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

మహిళకు మాతృత్వం గొప్ప అనుభూతి..దాన్ని పొందాలని అందరూ ఆశపడతారు.. అయితే కొందరు మహిళలు అందం.. శరీర ఆకృతి పోతుందనిపిల్లలను కనడం పూర్తిగా మానేస్తుండటమో లేక ఇతర విధానాలు అవలం భిస్తుండ టమో చేస్తున్నారు.. మరి కొందరు పిల్లల్ని కంటున్నప్పటికీ వారికి తల్లిపాలు ఇవ్వడం లేదు.. ముఖ్యంగా సెలబ్రెటీలు, సినీ నటులు సహా ధనవంతుల కుటుంబాల్లో అక్కడక్కడ ఇలాంటివి కనిపిస్తాయి.. ఈ విధానంఎంత మాత్రము సరికాదని వైద్య నిపుణు, ఆరోగ్య సంస్థ హెచ్చరి స్తోంది బిడ్డ, తల్లి యొక్క జీవితాల్లో తలి ్లపాల ప్రాముఖ్యత, దాని ఆవశ్యకత గురించిఅవగాహన కల్పించడం ఈ వారోత్స వాల ముఖ్య లక్ష్యం, మొదట 70 దేశాల్లో మొదలైన ఈ క్యాంపెయిన్ ఇప్పుడు 120కిపైగా దేశాల్లో కొనసాగు తోంది.

**తల్లిపాల విశిష్టత:**

బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపు ముర్రుపాలు పట్టాలి. బిడ్డను వ్యాధుల నుంచి రక్షించే ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్-ఎ, ఆ పాలల్లో సమృద్ధిగా ఉంటాయి.. ముర్రుపాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి..తల్లిపాల వల్ల బిడ్డకు మల విసర్జన సులభంగా అవుతుంది.. తల్లిపాలు తాగించడం వల్ల బిడ్డకు-తల్లికి చక్కటి అనుబంధం ఏర్పడుతుంది.. వ్యాధుల బారి నుంచి శిశువులను తల్లిపాలు రక్షిస్తాయి..తల్లిపాల వల్ల పోషకాహార లోపాలు తగ్గి 13 శాతం శిశు మరణాలు తగ్గించ వచ్చని, వారిలో మేథాశక్తి పెరుగు తుందని పరిశోధనల్లో తేలినట్లు పరిశీలకులు తెలుపుతున్నారు..బిడ్డ కోరుకున్న ప్రతిసారీ ఎంతసేపు తాగితే అంతసేపు తల్లిపాలు తాగించాలి..

**తల్లికి కలిగే ప్రయోజనాలు:**

బిడ్డకు తల్లి పాలివ్వడం వల్ల ఆరు నెలల్లోపు గర్భం దాల్చే అవకాశం ఉండదు. ఇది సహజ కుటుంబ నియంత్రణ పద్ధతిగా ఉపయోగ పడుతుంది..బిడ్డకు స్థన్యమివ్వడం వల్ల తల్లికి రొమ్ము, గర్భ సంచి, అండాశయం క్యాన్సర్‌లు వచ్చే అవకాశం తక్కువని కొన్ని సైన్స్ అధ్యాయనాలు చెపుతున్నాయి.. ప్రసవ సమయంలో స్థిరత్వం కోల్పోయిన గర్భసంచి పూర్వస్థితికి వచ్చి రక్తస్రావం తగ్గుతుంది.. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి.. పాలు, చేపలు, గుడ్లు, తాజా కూరగాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి..

**తల్లిపాల వారోత్స వాలు ఎందుకంటే:**

తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్న ఉద్దేశ్యంతో..

• వివరాలు 2లో

# బనకచర్ల ప్రాజెక్టు పై.. తెలంగాణ అభ్యంతరాలు.. సబబు కాదు

: గోదావరి నీటి సద్వినియోగంలో ద్వంద ప్రమాణాలపై తెలంగాణ ఆలోచించాలి

: సముద్రంలో కలిసే నీటిని మాత్రమే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మళ్లింపు

: ఏపీకి ఉన్న హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టు రూపకల్పన

: నీటి వనరుల వినియోగం ద్వారా రెండు రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకుందాం

: బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలమే చంద్రబాబు లక్ష్యం

: గోదావరికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకోవడంలో ఏపీకి సర్వహక్కులు

: రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి :**

తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నడటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణాకి ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయమా అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ఏపీకి సర్వహక్కులు ఉన్నాయిగోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృధాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు. సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్టిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని, సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు. శబరి నుంచి ఏటా దాదాపు 270 టీఎంసీల నీటి ప్రవాహం గోదావరిలో కలుస్తోందని తెలిపారు. సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. అనవసరపు రాద్ధాంతం తగదుగోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత..

• వివరాలు 2లో

# పట్టాలు ఇస్తామని మాట ఇచ్చాం.. నిలబెట్టుకుంటున్నాం..!

**: సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నాం పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్**



**కర్నూలు, హాస్పిటల్ ఆగస్టు 5 ప్రభాతవార్త :**

మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం గూడెం కొట్టాల వారికి పట్టాలు పంపిణీ చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం అశోక్ నగర్ నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో గూడెం కొట్టాల లో అత్యంత ఖరీదైన ఒక ఎకరం స్థలంలో 150 మందికి జీవో ఎంఎస్ నెంబర్:30 ప్రకారం ఇళ్ల పట్టాలను ప్రస్తుతం రెవెన్యూ శాఖ తరపున ఇస్తున్నామని ఆ తరువాత రిజిస్టర్డ్ పట్టాలను వారి పేరు మీద అందజేస్తామని మంత్రి టి.జి.భరత్ తెలియజేశారురాష్ట్రంలో ఈ జీవో నెంబర్ 30 ని జనవరి 2025 నెలలో ఇచ్చిన ప్రకారం మొదటి సారి మంత్రి నారా లోకేష్ గారి నియోజకవర్గం మంగళగిరి లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి కర్నూలులో ఇళ్ల పట్టాలు ఇచ్చి రికార్డ్ సృష్టించడం జరిగిందని మంత్రి తెలియజేశారు. దీనిని ఇంత త్వరగా కార్యరూపంలో పెట్టడం వెనక కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, ఆర్డిఓ తహసీల్దార్ ల కృషి ఉన్నదని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు మీకు కాలువలు, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు స్తంభాలు, రోడ్లు మున్సిపాలిటీ వారి ద్వారా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేశారు. ప్రజలు గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు చాలా కష్టాలు, నష్టాలు అనుభవించారని దానిని గుర్తుపెట్టుకుని 164 సీట్లతో మా ప్రభుత్వాము ఏర్పాటుకు మద్దతు ఇచ్చి వారికి బుద్ధి చెప్పారని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15న మహిళలందరికీ రాష్ట్రమంతా తిరగే వెసులు బాటుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలియజేశారు. టిడ్కో గృహాలను ఈ సంవత్సరం చివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, జగన్నాథ్ గట్టు లో గల ఇండ్లను కూడా అందుబాటులోకి తెస్తామని, అలాగే టీవీ9 కాలనీ ఇండ్లు మరియు కర్నూలు నగరంలో చాలా సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ తెలియజేశారు ఈ సందర్భంగా 150 మందికి మంత్రి అధికారుల చేతులు మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్డిఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు గూడెం రాజశేఖర్, మనోజ్ ప్రజలు పాల్గొన్నారు.

## బెల్లందొడ్డి గ్రామ పొలాల్లో పులి సంచారం..

- భయాందోళనలో ప్రజలు
- పులిజాడను కనుగొంటున్న ఫారెస్ట్ అధికారులు

**దేవనకొండ, ఆగస్టు05, ప్రభాతవార్త;**

మండలంలోని బెల్లదొడ్డి గ్రామ పొలాల్లో పులి సంచరిస్తున్న గ్రామస్తులు, రైతులు భయాందోళన



చెందుతున్నారు. ఈ విషయం ఫారెస్టు అధికారుల దృష్టికి వెళ్లడంతో మంగళవారం ఫారెస్టు అధికారులు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. పులి జాడలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. రాత్రి వేళల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని, పులి సంచరిస్తే సీసీ కెమెరాలలో రికార్డు అవుతుందన్నారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా పులి సంచరించినట్లు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఫారెస్టు అధికారులు తెలిపారు.

## ఆసుపత్రిలో.. నిరుపయోగంగా మందులు

- ప్రజా ఆరోగ్యం గాలికి వదిలేసిన వైద్యాధికారులు
- గ్రామాల్లో కనిపించని ఎంఎల్‌హెచ్‌పీలు

**హొలహర్వి, ఆగస్టు 05, ప్రభాతవార్త;**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. ఖరీదైన మందులు కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేస్తుంది. అయితే వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల పల్లె ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్నారు. వివరాల్లోకి వెళితే...

హొలహర్వి మండలంలోని అర్ధగేరి, హొలహర్వి పీహెచ్‌సీలు ఉన్నాయి. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. అర్ధగేరి పీహెచ్‌సీ పరిధిలో 8 మంది ఎంఎల్‌హెచ్‌పీలు, హొలహర్వి పీహెచ్‌సీ పరిధిలో 8 మంది ఎంఎల్‌హెచ్‌పీలు ఉన్నారు. ఎంఎల్‌హెచ్‌పీలు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు చికిత్సలు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలి. అయితే హొలహర్వి మండలంలోని ఆయా పీహెచ్‌సీ పరిధిలో ఉన్న ఎంఎల్‌హెచ్‌పీలు గ్రామాల్లో ఎప్పుడు పర్యటిస్తారో తెలియదని ప్రజలు వాపోతున్నారు. వైద్యాధికారుల సమన్వయ లోపంతో పల్లె ప్రజలకు వైద్యసేవలు సకాలంలో అందడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు పంపిణీ చేయాల్సిన మందులను వైద్యాధికారులు పంపిణీ చేయకపోవడంతో ఆసుపత్రిలో మందులు మూలనపడి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# విద్యుత్‌స్మార్టు మీటర్లకు వ్యతిరేకంగా సిపిఐ నిరసన

**- విద్యుత్ ఏఈకి వినతిపత్రం**

**బనగానపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు స్మార్టు మీటర్లు పెట్టడం, ట్రూ అఫ్ అదనపు చార్జీలను పెంచాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని బనగానపల్లెపట్టణంలో స్థానిక కరెంటు అఫీసు ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం విద్యుత్ ఏఈ శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్‌స్మార్టు మీటర్ల పెడితే పగలగొట్టండి అని చెప్పిన అప్పతి ప్రతిపక్షంలో నేటి మంత్రి నారా లోకేష్ చెప్పారు. వైసీపీ ప్రభుత్వం స్మార్టు మీటర్లు పెట్టి ట్రూ అఫ్ అదనపు చార్జీల పేరుతో ప్రజలపై విఫరీమైన చార్జీలు వేస్తుందని మాకు అధికారం ఇవ్వండి మేం వీటిని



రద్దుచేస్తామని నాడు కూటమి నేతలు ప్రజలకు హామి ఇచ్చారని అధికారం చేపట్టాక అదే స్మార్టు మీటర్లు బిగిస్తున్నారన్నారు. ట్రూ అఫ్ అదనపు కరెంటుచార్జీలు పెంచారని ప్రభుత్వ మారినా ప్రజలపై భారాలు వేయడం అగలేదన్నారు. పైగా ఈస్మార్టు మీటర్ల వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం లేదని భారాలు పడవని ఏపీఈపీడీసిఎల్ సిఎండి ద్వారా ప్రకటన చేయిస్తున్నారన్నారు. వీటివల్ల ప్రజలకు నష్టం లేకపోతే ప్రతిపక్షంలో ఉండగా ఎందుకు వ్యతిరేకించారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా స్మార్టు మీటర్లు, పెంచిన కరెంటు చార్జీలు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కేవలం బడా పారిశ్రామిక నేత ఆదాయానికి ప్రయోజనం కలిగించేందుకు ప్రభుత్వం ప్రజలపై భారం మోపేందుకు సిద్దమయిందన్నారు. స్మార్టు మీటరు మీ ఇంటికి పెట్టడానికి మీరు అంగీకరిస్తే పులిబోనులో తలపెట్టినట్లేనని స్మార్టుమీటర్లు మీ ఇంటికి పెట్టనివ్వ వద్దని చెప్పారు. వీటి రద్దుకు జరుగుతున్న ఆందోళనలో ప్రజలందరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి, సిపిఐ మండల కమిటీ సభ్యులు శివనాగయ్య, ఖాదర్, అవుకు సిపిఐ శాఖ నాయకుడు నాగాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు చందు, మాదాసు, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తుంబలం సొసైటీకి కోటి 20 లక్షలు రుణాలు మంజూరు ..!

**: సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప**

**పెద్దకడబూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :**



చిన్న తుంబలం సహకార పరపతి సంఘం( సొసైటీ )కి కోటి 20 లక్షల రుణాలు మంజూరైనట్లు సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇందులో ఎల్ టి లోన్లు కోటి 50 లక్షలు, క్రాప్ లోన్లు 20 లక్షలు మంజూరయ్యాయని సొసైటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. రైతులుకు రుణాలతో పాటు ఎరువులు వ్యవసాయ పనిముట్లు యంత్రాలు తదితర వాటికి సంబంధించి సొసైటీ సిబ్బందిని సంప్రదించాలన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న అర్హులైన ప్రతి రైతుకు రుణాల అందిస్తామన్నారు.

# అమ్మ పాలు.. అమృత సంజీవని..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వరల్డ్ అలయెన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్(వాబా) అనే సంస్థ పర్యవేక్షణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో), యునిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు అనుబంధంగా..ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను ఏటేట ఆగస్టు 1వ తేది నుండి 7వ తేది వరకు నిర్వహిస్తున్నారు. తల్లిపాలను ముఖ్యంగా
బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలను ఎందుకు పట్టించాలనే అంశంపై ఏటా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

**ప్రతి 100 మిల్లీ లీటర్ల తల్లిపాలలో:-**
కొవ్వు: 4.2 మిల్లీలీటర్లు, పాలీఅన్‌శాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్:14 శాతం, ప్రొటీన్లు: 1.1మి,లీ, కార్బోహైడ్రేట్లు: 7మి.లీ, కాల్సియం: 0.03 శాతం,
ఫాస్ఫరస్: 0.014 శాతం, సోడియం: 0.015 శాతం, పొటాషియం: 0.055 శాతం, క్లోరిన్: 0.043, దీన్ని ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించాల్సిన అవసరము ఎంతైన ఉంది..

# బనకచర్ల ప్రాజెక్టు పై.. తెలంగాణ అభ్యంతరాలు.. సబబు కాదు

**(మొదటి పేజీ తరువాయి ) :** నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరంబనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు. సముద్రంలో కలిసే నీటిని వరద కాలంలో మాత్రమే రోజుకు 2 టీఎంసీల చొప్పు 200 టీఎంసీల వరకూ నీటిని కరవుపీడిత ప్రాంతాలకు తరలిస్తే ఎగువ రాష్ట్రానికి వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.నీటి వనరుల సద్వినియోగం చేసేందుకు, రాయలసీమ లాంటి కరవు ప్రాంతాల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఫరూక్ ద్వజమెత్తారు.లోవర్ రైపీరియన్ రైట్స్ అనేది నదీ జలాల చట్టంలో ఓ ముఖ్యమైన అంశమని దిగువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకే బనకచర్ల రూపకల్పసముద్రంలోకి కలిసే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలను మాత్రమే పోలవరం బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.జీడబ్ల్యూడిటి అవార్డు లోని క్లాజ్ 4 ప్రకారం రాష్ట్రాలకు, గోదావరి నుండి ఇతర రివర్ బేసిన్లకు నీటిని తరలించే హక్కు ఉందని మంత్రి వెల్లడించారు. ఆ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం కాలేశ్వరం, సీతారామ లిఫ్ట ప్రాజెక్టులు చేపట్టిందని, కొన్ని అనుమతులు ఈ క్లాజు ప్రకారమే వారికి కేంద్ర జలసంఘం ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సానుకూలమేనని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని,రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యమని మంత్రి ఫరూక్ అన్నారు. నీటి వనరుల్ని వినియోగించుకుని రెండు రాష్ట్రాల ప్రయోజనాలనూ కాపాడుకుందామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం

**- సిడిపివో తేజేశ్వరీ**

**రుద్రవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త :**




తల్లిపాలే బిడ్డకు అమృతమని ఐసిడిఎస్ సీడీపీవో తేజేశ్వరీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలోని తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలు పోతపాల వల్ల వచ్చే జబ్బులు, నష్టాల గురించి సీడీపీవో అవగాహన కల్పించారు. అప్పుడే బిడ్డకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్లించాలని సూచించారు. కాన్పు అయిన తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత ముర్రుపాల వల్ల కలిగే ప్రయోజనాలు తదితర వాటిపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం వారికి పండ్లు, బ్రెడ్‌లు పంపిణి చేశారు. సూపర్‌వైజర్ రషీదా బేగం, అయా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు అయాలు, తల్లులు పాల్గొన్నారు.

# తిరుమల అన్నదాన ట్రస్టుకు రూ 10లక్షలు విరాలం

**కోవెలకుంట్ల, అగస్టు 5, ప్రభాతవార్త :**



తిరుమల తిరుపతి దేవస్థానములో అన్నదాన ట్రస్టుకు రూ 10లక్షలు విరాళం అందిస్తునట్లు కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు నాగరాజు, వరలక్ష్మి దంపతులు చెప్పారు. మంగళవారము తిరుమల ఎడిఐ ఈఓ వెంకటయ్యచౌదరి 10లక్షలు డిడిని అందించామని చెప్పారు.

# బీసీ జెండా పట్టు గోవా బాట పట్టు

**మహానంది, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



బీసీ జెండా పట్టి గోవా బాట పట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం మహానంది మండలం బోయలకుంట్ల మెట్ట వద్ద బీసీ నాయకులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రాష్ట్రస్థాయిలో ఓబీసీల ప్రధాన డిమాండ్ల సాధన కోసం గోవా మహాసభలో విస్తృతంగా చర్చిస్తామన్నారు. తగిన కార్యచరణ రూపొందించి దేశవ్యాప్తంగా మహోద్యమాలను నిర్మించి సమరశీల పోరాటాలకు సిద్దమవుతామన్నారు. ఈనెల 7న గోవాలో జరిగే సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి ఓబీసీ నాయకులు పెద్దలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమహేశ్వర్‌రావు, అధకార ప్రతినిధి శ్రీను, నంద్యాల జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ గౌడ్, రాజు, మాలి, హనుమంతి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడాపురం నుండి ఎర్రమఠం వరకు లిఫ్ట్‌ల నీళ్లు వదలరా?

**- సిపిఎం**

**కొత్తపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



గుమ్మడాపురం నుండి ఎర్రమఠం వరకు నీళ్లు వదలరా? గుమ్మాపురం నుండి ఎర్రమఠం వరకు పంటలు సాగుచేసే రైతులు లిఫ్ట్ నీళ్ళకు అనర్హులా? అని మండల కార్యదర్శి ఎన్ స్వాములు, నాయకులు దినేష్ అన్నారు. ఈసందర్బంగా వారు మంగళవారం మాట్లాడుతూ కొత్తపల్లె మండలంలోని శివపురం నుంచి సింగరాజుపల్లె రైతులకు మాత్రమే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు అందిస్తున్నారు. గుమ్మడాపురం నుండి ఎర్రమఠం వరుకు సాగుచేసుకుంటున్నటువంటి రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లు అందకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఇప్పటికే వర్షాలు లేక మండలంలోని రైతులు సతమతమవుతున్నారన్నారు. మండలంలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కమిటీ వారు రైతాంగం నష్టపోతుంటే చుస్తుండడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నష్టపోతున్న కొత్తపల్లి మండల రైతాంగాన్ని అదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలో పెద్ద ఎత్తున అందోళన చేపడతామని వారు తెలిపారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**కొత్తపల్లె, ఆగస్టు 5,ప్రభాతవార్త:**



విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు లోనుకాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ విద్యార్థులకు సూచించారు. ఆయన మంగళవారం స్థానిక రాజరాజేశ్వరీ హైస్కూల్ నందు కరస్పాండెంట్ పురుశోత్తమ్‌రెడ్డి అధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించి పాఠాల పట్ల శ్రద్ద చూపాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. వాటివల్ల జీవితాలు శూన్యమవుతాయన్నారు. విద్యార్థులు రాగ్యింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. బాలికలు ఇతరులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆడపిల్లలు ఎక్కడ బాల్యవివాహాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇచ్చి బాలికల జీవితాలను కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యుగందర్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు 100డెస్కులు పంపిణి

**: 1989 - 1990 పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు డెస్కులు : శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో పాఠశాల అభివృద్ధి : హర్షం వ్యక్తం చేసిన విద్యాకమిటి చైర్మన్ సిహెచ్ శివకుమార్**

**ఆత్మకూరు, ఆగష్టు05, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే పాఠశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా టిడిపి పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త యుగందర్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు 1989 - 1990 పూర్వ విద్యార్థులు (యుఎస్‌ఎ) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రమీల భూషిరెడ్డి, అనంతపురం జిల్లా గవర్నమెంట్ మెడికల్ కళాశాల రేడియాలజి ప్రొఫెషర్ డాక్టర్ బి.సురేష్, ఆత్మకూరు పట్టణానికి చెందిన మైనార్టీ జ్యువెలరి యువకుడు జ్యువెలరి వ్యాపారి ఆర్.మన్సురవలిలు విద్యార్థులకు 100 డెస్కులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సిహెచ్.శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం తమ వంతు సహయ సహకరాలు అందించిన దాతలకు యుగందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా పూర్వ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించడం హర్శించదగ విషయమన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి జనరల్ సెక్రటరి బర్నాల రమేష్, సోమశేఖర్‌రెడ్డి, హెచ్ఎం దేవానంద్, శివప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు నయూమ్, విద్యార్థీనీ, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.



# నాణ్యమైన భోజనం అందిస్తాం..

**: ఆలూరు ఎంఈఓ 2 చిరంజీవి రెడ్డి**

**ఆలూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :**



సంక్షేమ హాస్టల్స్ లో ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తుందని ఆలూరు ఎంఈఓ 2చిరంజీవి రెడ్డి అన్నారు. మంగళవారం ఆలూరు మోడల్ గర్ల్స్ హాస్టల్ ను ఆయన తనిఖీ చేశారు. భోజనం ను ఆయన పరిశీలించారు. విద్యార్థినిలతో కలసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థులకు రుచి కరమైన భోజనం అందించేందుకు సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రాఘవ రావ్, వైస్ ప్రిన్సిపాల్ వీరేష్,వార్డెన్ సుధారాణి పాల్గొన్నారు.

# మండ్లెం గ్రామానికి ప్రత్యేక విద్యార్థి బస్సు వేయాల

**నందికొట్కూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త :**



జూపాడుబంగ్లా మండల పరిధిలోని మండ్లెం గ్రామానికి విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక విద్యార్థి బస్సుఏర్పాటు చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ధర్నా చేసి ఇన్‌చార్జ్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు నిత్యం మండ్లెం గ్రామం నుండి పాఠశాల, ఇంటర్మీడియెట్, డిగ్రీ మరియు ఐటిఐ కళాశాలకు వెళ్ళేందుకు ప్రతి రోజు వచ్చి వెళుతుంటారని, అయితే బస్సులు గ్రామంలో నిలపడంలేదని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి కళాశాలలకు వెళ్ళలేక విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని సంభంధిత అధికారులు స్పంధించి ప్రత్యేక విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలని యన కోరారు. విద్యార్థి సంఘం నాయకులు వినయ్, చంద్రాంత్, సోహెల్, భరత్,శంకర్, హేమంత్ పాల్గొన్నారు.

# రైతన్నలకు సరిపడే యూరియాను పంపిణీ చేయాలి

**హులగుంద, ఆగష్టు 5, ప్రభాతవార్త :**



రైతన్నలకు సరిపడే యూరియాను పంపిణీ చేయాలని రైతన్నలు మండల అధికారులు జిల్లా అధికారులకు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం రైతన్నలు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో,2,3 వారాలుగా పేర్లు నమోదు చేసుకున్నా యూరియా మాత్రం సరఫరా కావడం లేదంటూ వివిధ గ్రామాల రైతులు ఏపీ రైతు సంఘం నాయకులు మండిపడ్డారు. గ్రామానికి సరఫరా అయ్యే యూరియాను ప్రతి రైతుకు మూడు బస్తాల చొప్పున పంపిణీ అయ్యేలా చూస్తామని వ్యవసాయ అధికారులు హామీ ఇస్తున్నా, సరైన సమయంలో మాత్రం యూరియా అందకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఉన్న రైతు సేవ కేంద్రం వద్ద రెండు లారీల యూరియా వచ్చింది. అయితే యూరియా వచ్చిందన్న సమాచారంతో అక్కడికి సుమారు వందల మంది రైతన్నలు వచ్చారని రెండు లారీల్లో480 యూరియాబస్తాలు వచ్చిందని వందల మంది రైతులను ఇదేం సరిపోతుందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో అధికారులు యూరియా కోసం వచ్చిన రైతులను సరి చేసేందుకు పోలీసులను పిలవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం యూరియాను సకాలంలో ప్రభుత్వం రైతులకు యూరియాను అందజేస్తే కొరత లేకుండా రైతన్నలు ఇబ్బంది తలస్యకుండాసమస్య పరిష్కారం అవుతుందన్నారు . సుమారు రెండు మూడు వారాలకు ముందే రైతులు యూరియా కోసం పడిగాపులు పడాల్సి వచ్చిందని బయట మాత్రం ఇదే యూరియా ప్రైవేటు డీలర్ల వద్ద అధిక రేట్లకు విక్రయిస్తున్నారన్న పుకార్లు వినిపిస్తున్నాయని ప్రభుత్వం యూరియాను సకాలంలో అందించి ప్రైవేట్ డీలర్ల వద్ద పరిశీలనలు చేపట్టి యూరియా కొరతను తీరిస్తే ఇలాంటి సందర్భాలు తలెత్తవని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల గోడును విని, యూరియా కొరతను తీర్చేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రతి ఊరు పట్టణం గ్రామంలో సైతం.. యూరియా కోసం బారులు తీరాల్సిన అవసరం ఏ రైతుకు ఉండదని ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతులకు సకాలంలో యూరియాను చెల్లించాలని అటు రైతు సంఘాల నేతలు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ ను వివరణ కోరగా... ప్రభుత్వానికి గత నెల రోజుల ముందే ప్రతి రైతు సేవా కేంద్రానికి సంబంధించి ఇండెంట్ను పంపామని అయితే అక్కడి నుండి యూరియా రావటంలో ఆలస్యం కావడంతో ఇలాంటి సన్నివేశాలు చూడాల్సి వస్తుందని ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతులకు కొరత లేకుండా యూరియాను అందించేందుకు కృషి చేస్తామని, రైతులు సంయమనం పాటించాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వ బాలికల వసతిగృహం తనిఖీ

**- విద్యార్థినీలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీసిన ఏఎస్‌డబ్ల్యూఓ**

**ఆదోనిలీగల్, ఆగస్టు05, ప్రభాతవార్త ;**



పట్టణంలోని ప్రభుత్వ బాలికల సమీకృత వసతి గృహాన్ని మంగళవారం ఏఎస్‌డబ్ల్యూఓ కె.బాబు సందర్శించారు. అలాగే బాలికలకు అందుతున్న భోజనాన్ని తనిఖీ చేశారు. అక్కడే విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలకు కెరీర్ గైడ్, కౌన్సెలింగ్‌పై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో చదువుంటేనే విలువ ఉంటుందన్నారు. అందుకు తగ్గ ఉద్యోగాలు వస్తాయన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సమీకృత హాస్టల్ వార్డెన్ స్వామిదేవి, సరస్వతి, నంబర్ 1 హాస్టల్ వార్డెన్ సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యార్థులతో వ్యవసాయ క్షేత్ర సందర్శణ

**- ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు**

**రుద్రవరం, ఆగష్టు 5, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాల మరియు కళాశాల విద్యార్థులు అగ్రికల్చర్ సబ్జెక్టులో భాగంగా ఒకేషనల్ ట్రైనర్ జ్యోతి ప్రియ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన విద్యార్థులు సమీపంలోని వ్యవసాయ పొలాలను మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి వరిమడిలో అందరు కలిసి వరినాటు వేశారు. అదేవిధంగా పైరు పెంపకవిధనాలు, నేల రకాలు, సేంద్రియ ఎరువుల ఉపయోగం నీటినియంత్రణ పద్దతులు అనేక అంశాలపై అవగాహన చేసుకుంటూ ఆ రైతుల ద్వారా ఎలా పంటలు పండిస్తున్నారని తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులు పాఠశాల తరగతుల్లో నేర్చుకునే సిద్దాంతాల ప్రాక్టీస్ ఉపయోగాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశం పొందారన్నారు. విద్యార్థుల్లో వ్యవసాయంపై అసక్తిపెరిగేలా చేయడం తల్లిదండ్రులు ఎలా కష్టపడుతున్నారో ఇక్కడ చూశారన్నారు. అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశనాన్ని అందించారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బషీర్ అహమ్మద్ హిందిపండితులు నాగరాజు తెలుగుపండిట్ దివాకర్, ఉపాధ్యాయ బృందం, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఈకార్యక్రమాన్ని చూసి అభినందిస్తు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమన్నారు.

# బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ గ్యారెంటీ..!

**పెద్దకడబూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండల పరిధిలో మేకడోనా నౌలేకల్ ముచ్చిగిరి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి యువనేత ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశాడని చంద్రబాబు మోసాలను ఎండగట్టేందుకే నేరుగా ప్రజలను వచ్చి కలుస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న టిడిపి నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. తల్లికి వందనం పథకం డబ్బులు చాలామందికి రాలేదన్నారు ప్రతి ఇంట్లో ఉన్న ఆడబిడ్డకు ఎంత ముందుంటే అంతమందికి 1500 చొప్పున ఇవ్వాల్సి ఉండగా సంవత్సరం దాటిన ఆ పథకము నేటికీ అమలు అమలు చేయలేదని చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేంతవరకు వైసిపి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గజేంద్ర రెడ్డి పూజారి ఈరన్న అర్లప్ప మేక డోనా వైసిపి నాయకులు నారాయణస్వామి యోగేంద్ర నాగేంద్ర షేర్ ఖాన్ పటేల్ నౌలేకల్ వైసిపి నాయకులు హనుమప్ప నాగరాజు శరణప్ప హనుమంతు ఆంజనేయ వెంకటేష్ నరసప్ప రామాంజి నరసయ్య కాశీం ముచ్చిగిరి వైసీపీ నాయకులు హనుమంతు నాగప్ప సురేష్ వివిధ గ్రామాల వైసీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల , సుంకులాపరమేశ్వరి విగ్రహాల ఊరేగింపు

**క్రిష్ణగిరి, ఆగస్టు5, ప్రభాతవార్త :** మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో మంగళవారం రోజు సీతారాముల,సుంకులా పరమేశ్వరి ప్రతిష్ట సందర్భంగా విగ్రహామూర్తుల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న,జ యమ్మ దంపతులు పాల్గొన్నారు. ప్రాతకాలపూజ, యాగమండప దేవతాజ పాదులు, మూల మంత్రహోమములు మహ మంగళహారతి నిర్వహించారు. ఆదిత్యాది నవగ్రహజ పములు, ప్రధాన దేవత హోమాలు, పుష్పాదిశయ్యాదివాసములు, ప్రతిష్టాంగ హోమం మహా మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం కావించారు. ఉత్సవ కమీటీ సభ్యులు గ్రామపెద్దలు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు పండితులు తీర్థప్రసాదములను అందజేశారు.



## బాలసదనము తనిఖీ , రికార్డులు పరిశీలన

**– బాలల సంరక్షణ విభాగం అధికారి కె. శ్రీనివాస్**

**ఆళ్లగడ్డ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలో నడపబడుతున్నటువంటి బాలసదనమును మంగళవారం జిల్లా బాలల సంరక్షణ విభాగం రక్షణ అధికారి కె శ్రీనివాస్ సందర్శించి తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం బాలసదనములో పిల్లలతో కలిసి అల్పాహారాన్ని సేవించి నాణ్యత తనిఖీచేశారు. బాలసదనము ఇంచార్జీ సూపరింటెండెంట్ జ్యోతితో మాట్లాడి అక్కడి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల బాలకలు తల్లిదండ్రులు కోల్పోయిన, నిరాధారణకు గురయిన బాలికలు ఇందులో ప్రవేశానికి అర్హులని అలాంటి బాలికలు జిల్లాలో ఏవరైనా ఉన్నా 1098కు ఫోన్ చేసి తెలుపవచ్చని లేదా నంద్యాలలో ఉన్నటువంటి జిల్లా బాలల సంరక్షణ భాగం కార్యాలయంను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భారతీ, సరస్వతి, హరిలక్ష్మి పాల్గొన్నారు.



## ద్విచక్రవాహనదారులు అదమరిస్తే ప్రమాదమే

**– బనకచర్లలో స్పీడ్ బ్రెకర్లతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**పాములపాడు రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** పాములపాడు మండలం బనకచర్ల గ్రామంలో సీసీ రోడ్డుపై అత్యధికంగా స్పీడ్ బ్రేకర్లు వేయడంతో నిత్యం వెలుగోడు, నంద్యాలకు వెళ్లె ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. స్పీడ్ బ్రెకర్లు ఎక్కువగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు కిందపడే పరిస్థితి ఉంది. దగ్గరకు వచ్చేవరకు స్పీడ్‌బ్రేకర్లు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు కింపడిన పరిస్థితులున్నాయి. అధికారులు స్పందించి స్పీడ్‌బ్రేకర్లు కొన్నింటిని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



## వాట్సాప్ గవర్నెన్సను సద్వినియోగం చేసుకోండి

**చాగలమర్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సాప్ గవర్నెన్సను ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మేజర్ గ్రామ పంచాయితీ కార్య నిర్వాహణ అధికారి తారకేశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రజల చేతిలో ప్రభుత్వం (మనమిత్ర)పై ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించి కరపత్రాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం వాట్సాప్ నంబర్ క్యూఆర్‌కోడ్ వంటి వాటితో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. వాట్సాప్ నం.9552300009 ద్వారా ప్రభుత్వ రంగ సేవలకు సంబంధించి సుమారు 200లకు పైగా పౌర సేవలు పొందవచ్చున్నారు. కార్యాలయాల చుట్టు తిరుగకుండా వారి మొబైల్‌లో ఉన్న వాట్సాప్ ద్వారా నేరుగా సేవలు పొందవచ్చున్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో అయా గ్రామాల పంచాయితీ కార్యదర్శుల ద్వారా మనమిత్ర అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం జీవయ్య, మండల పరిషత్ కార్యాలయ సహాయకులు బషీర్, ఉపాధ్యాయులు, పంచాయితీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మాలల హక్కులను కలరాస్తున్న కూటమి ప్రభుత్వం

**ఆలూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మాలల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తుందని మాల మహానాడు సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది విమర్శించారు. మంగళవారం ఆలూరులో విలేకరులతో మాట్లాడారు మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు ఆగస్టు 3న కుప్పం నుండి ఇచ్చాపురం వరకు ప్రారంభమైన మాలల రాజ్యాంగ పరిరక్షణ యాత్ర విజయవంతంగా జరుగుతుందని కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్సీ వర్గీకరణను అందరూ వ్యతిరేకిస్తుంటే చంద్రబాబు నాయుడు మాత్రం వత్తాసు పలకడం మంచిది కాదు అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఎస్సీలపై దాడులు చేయించి చాలా అరాచకాలు సృష్టిస్తుందన్నారు. మాలల హక్కులను కాల రాయాలని చూసే ప్రభుత్వాలకు మాలలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మాలల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అశోక్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి మాల జైత్రయాత్రని రాయలసీమలో జిల్లాలో అన్నిమాల కుల సంఘాలు, ఉద్యోగుల సంఘలతో కలిసి విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ జనాభా పెరిగిందానికి అనుగుణంగా 20 శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా నాయకులు అడ్వకేట్ వీరేష్, మల్లికార్జున, నాగేంద్ర, మహేష్, ధనుంజయ, పాల్గొన్నారు.



## మనమిత్రను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పాములపాడు రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మన మిత్రను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కృష్ణప్రియ, వివిధ గ్రామపంచాయితీ కార్యదర్శులు అన్నారు. మంగళవారం మండలంలోని అన్నిగ్రామాల్లో పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మనమిత్రను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 9552300009 అనే నంబర్‌ను సేవ్‌చేసుకొని వాట్సాప్‌లో హాయి అని పెడితే ప్రభుత్వ సేవలు అన్ని మీకు అన్ని అందుబాటులో ఉంటాయని వాట్సాప్ ద్వారాను ప్రభుత్వ సేవలు పొందవచ్చున్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## డబ్బా పాల కన్న తల్లిపాలే మిన్న

**వెల్దుర్తి, ఆగస్టు5, ప్రభాతవార్త :** శిశువులకు డబ్బా పాల కన్న తల్లిపాలే మిన్న అని ఐసిడిఎస్ సిడిపిఓ లూక్ అన్నారు. మండలంలోని వెల్దుర్తి 3, 5వ అంగన్‌వాడీకేంద్రంలో. సూదేపల్లి గ్రామంలోని 1,2వ అంగన్‌వాడీకేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి సిడిపిఓ లూక్ సూపర్‌వైజర్ పద్మావతితో కలిసి హాజరయ్యారు. రికార్డులు పరిశీలించారు. తల్లిపాల వల్ల కలిగే లాభాలను తల్లులకు వారు వివరించారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. తల్లిపాలలో వ్యాధినిరోధకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. అంగన్‌వాడీటీచర్లు సరస్వతి, ఈదమ్మ, సాలమ్మ, రమణమ్మ, బాలింతలు, తల్లులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



**– నర్సాపురంలో తల్లిపాలవారోత్సవాలు –**

మండలంలోని రామళ్లకోట సెక్టార్‌లోని నర్సాపురం అంగన్‌వాడీసెంటర్‌లో సూపర్‌వైజర్ ఏ.శ్రీదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలే శిశువుకు మొదటి టీకా అన్నారు. గ్రామంలో తల్లిపాలవారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కె జయభారతి, అంగన్‌వాడీటీచర్ జ్యోతి, తల్లులు, బాలింతలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**నందికొట్కూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల తాలుకా అధ్యక్షుడు ఆర్.నర్సరాజు తెలిపారు. మంగళవారం స్తానిక గ్రామ రెవెన్యూ అధికారుల భవనంలో రండి...టీ త్రాగుతూ. మాట్లాడుకుందాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కోంటున్న ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం స్పష్టమైన పరిష్కార మార్గాలు చూపాలని వారు కోరారు. రీడెప్లాయ్ మెంట్ ప్రాతిపదికన సీనియర్ ఎఎన్‌ఎంలను దూరప్రాంతలలో విధులు నిర్వహించమని ఒత్తిళ్ళుకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ విషయంలో వారికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగులకు వెంటనే పిఆర్‌సి ఏర్పాటు చేయాలని, డిఏలను తక్షణమే చెల్లించాలన్నారు, అనంతరం ఏపి విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మౌళిభాష మాట్లాడుతు రేషనలైజేషన్‌లో విఆర్వోలకు సంభంధం లేకుండా ప్రతి గ్రామానికి ఒక విఆర్వోను కొనసాగించాలని, అలాగే గ్రామ రెవెన్యూ అధికారుల పదోన్నతుల రేషియోను 80:20కి పెంచాలని అలాగే వన్ టైం సెటిల్మెంట్ చేసి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లోని సీనియర్ అసిస్టెంట్,ఎంఆర్‌ఐ,ఖాళీలను విఆర్వోలతో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రేడ్-2, విఆర్వోలను గ్రేడ్-1 పదోన్నతి కల్పించాలని వారు కోరారు. గ్రామ సర్వేయర్‌లకు సమయపాలన లేకుండా విధులు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రస్తుతం ప్రభుత్వం రీ సర్వే కోసం చాల సమయం ఇచ్చిందని అయితే జిల్లా అధికారులు మాత్రం వెంటపడి రేయింబవళ్ళు పని చేయిస్తున్నారని ఏపిజిఈఏ సహాయ కార్యదర్శి రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శి భువనేశ్వరి, కోశాధికారి రాముడు, ఉపాధ్యాక్షులు మద్దిలేటి, నూరుల్లా, కృష్ణమూర్తి, నాగేశ్వరమ్మ, మహాబూబ్‌బాష, జ్యోతి పాల్గొన్నారు.



## ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా

**ఆళ్లగడ్డ, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా కాబట్టి ప్రతి తల్లి తమ బిడ్డకు తమ పాలనే తాగించాలని ఆళ్లగడ్డ అర్బన్ సెంటర్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ తెలిపారు మంగళవారం ఆళ్లగడ్డ అర్బన్ సెక్టార్ పడకండ్ల సచివాలయం పరిధిలో 1, 2, 3, 4 అంగన్‌వాడి కేంద్రాలు కలిసి పడకండ్ల 4 అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈవారోత్సవాలకు ఆమె హాజరయి తల్లిపాల ప్రాముఖ్యతను, పోత పాల వల్ల కలిగే నష్టాలను తదితర విషయాలపై తల్లులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. పడకండ్ల అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సాలమ్మ, ఉమ, గర్భవతులు, బాలింతలు, చంటిబిడ్డల తల్లులు ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు మహిళా పోలీసులు, పాల్గొన్నారు.



## విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేయాలని వామపక్షాల ధర్నా

**కోడుమూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం పేద ప్రజలపై అదనపు భారం మోపేందుకు తలపెట్టిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట వామపక్షాలు ధర్నా చేశాయి. ముందుగా స్థానిక కోట్ల సర్కిల్ నుంచి ట్రాన్స్‌కో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వామపక్ష పార్టీల అనుబంధ సంస్థల కమ్యూనిష్టు నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా నుద్దేశించి జిల్లా వామపక్షాల నాయకులు ఆవుల శేఖర్, మండల కార్యదర్శులు రాజు, గఫూర్‌మియ్యా, బి.క్రిష్ణలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనల్లో సామాన్య ప్రజల జీవిన విధానాలు అదోగతి పాలవుతున్నాయన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచవని హామీలిచ్చి అధికారంలోకి రాగానే ఇస్టాను సారంగా విద్యుత్ చార్జీలు పెంచారని ఆంధోళన వ్యక్తం చేశారు. వీటితోనే ప్రజలంతా ఇబ్బందులు పడుతుంటే వీటికి తోడు ఇటీవల కాలంలో విద్యుత్ స్మార్టు మీటర్లు బిగిస్తూ మోయలేని భారం మోపుతోందన్నారు. వీటిని వెంటనే ఆపక పోతే ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలుడిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని వామపక్షాల ప్రతినిధులు ట్రాన్స్‌కో అధికారికి వినతి పత్రంను అందజేశారు. వామపక్షాల నాయకులు రంగస్వామి, వీరన్న పాల్గొన్నారు.




## మనమిత్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**రుద్రవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు మన మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం ఎంపీపీ మబ్బు బాలస్వామి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని అయా వీధుల్లో ప్రజలకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన ర్యాలీ కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయా గ్రామ పంచాయితీల కార్యాలయాల్లో ఐదవ తేది రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించామన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా ప్రజల ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో పొందవచ్చున్నారు. 9552300009 అనే మిత్ర వాట్సాప్ ద్వారా సేవలు సులభతరంగా పొందవచ్చున్నారు. జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, పంచాయితీ కార్యదర్శులు మల్లిఖార్జునరెడ్డి, గోపాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గోరంట్లలో పొలం పిలుస్తోంది

**కోడుమూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు గ్రామానికి చెందిన సద్దల ఈశ్వరయ్యకు చెందిన పొలంలో వేసిన పత్తి పంటను సందర్శించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సమాచారం తెలుసుకున్న రైతులు అక్కడికి వచ్చి సాగు చేసిన పంటల గురించి వ్యవసాయ అధికారులకు ప్రస్తావనకు తెచ్చారు. రైతుల సూచనల మేరకు స్పందించిన మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ రైతులతో ముఖిముఖీగా పంటలపై తగు సూచనలు వివరించారు. వర్షాభావంతో ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులంతా తప్పని సరిగా యూరియా ద్రావణంతో స్ప్రే చేయించాలన్నారు. ప్రస్తుతం సాగు చేసిన పత్తి పంటలకు ఆశించే చీడ పురుగల నివారణలపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సమగ్ర సస్య రక్షణ చర్యలు,రసాయనక వాడకాలపై తీసుకోవాల్సిన సూచనల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం అందని వారు ఎవరైన ఉంటే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. గోరంట్ల గ్రామ సర్పంచ్ బాలక్రిష్ణ,రైతులు రామక్రిష్ణ,రాముడులు పాల్గొన్నారు. గ్రామానికి మంజూరైన యూరియా ఎరువులను వ్యవసాయ అధికారులు అందించారు.




## స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొడతాం..!

**– ప్రజా సంఘాల నాయకులు**

**దేవనకొండ, ఆగస్టు05, ప్రభాతవార్త;** మా ఇళ్లకు స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొడతామని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం దేవనకొండలోని విద్యుత్‌శాఖ కార్యాలయం ముందు ప్రజా సంఘాలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్‌లు తదితరులు ప్రజలతో కలిసి ధర్నా చేపట్టారు. విద్యుత్‌శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించబోమని, విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పి నేడు మాట తప్పిందన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై పెనుభారం పడనుందన్నారు. ఇప్పటికే పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లను తొలగించి, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, రవీంద్ర, సూరి, అశోక్, అబ్బాస్, రవి, రామంజి, భాస్కర్, బాషా, శంకర్, విజయ్, సీనయ్య పాల్గొన్నారు.




## స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే 10 క్రీడలను సద్వినియోగం చేసుకోండి

**: స్పోర్ట్స్‌క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా : నంద్యాల జిల్లాలో నిర్వహిస్తున్న క్రీడలను విజయవంతం చేయండి : క్రీడలో పాల్గొనే క్రీడాకారులు తమ వివరాలను ముందస్తుగానే నమోదు చేసుకోండి : ఈనెల 29న జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా పోటీలకు సిద్ధం**

**ఆత్మకూరు, ఆగస్టు05, ప్రభాతవార్త :** ఈనెల 29వతేదిన హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకల సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవం పెద్దఎత్తున్న నిర్వహించుకుంటున్న సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు అన్ని విదాలుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని స్పోర్ట్స్‌క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ ఆదేశాలలో భాగంగా 10 క్రీడాంశాలలో స్త్రీ, పురుషులకు మూడు దశలుగా ఉంటాయని అన్ని జిల్లా స్థాయి జోనల్ స్థాయి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు, ఎంపికలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. జోనల్ స్థాయి పోటీలు జోన్ 4 తిరుపతిలో నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయి పోటీలు విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్చరీ, అథెటిక్స్, బ్యాట్మెంటన్ సింగిల్స్, డబుల్స్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, హాకీ, కబడ్డి, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ క్రీడలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడాకారులు అందరు సంబందిత జిల్లాలో తప్పనిసరిగా నివాసిగా ఉండాలని తెలిపారు. 22 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 6 నుండి 10వరకు, జోనల్ స్థాయి పోటీలు 11 నుండి 14 వరకు, రాష్ట్ర స్థాయి పోటీలు 16 నుండి 20తేదిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల నంద్యాల జిల్లా క్రీడా కారులు, క్రీడాకారిణులు, 10 క్రీడాంశాలలో క్రీడల పోటీలలో ఎంపికలో జిల్లాలోని 10 సంబందిత క్రీడా సంఘాల ప్రతినిధులు వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు వారి సహకారంతో పాల్గొనవచ్చునని తెలిపారు. 8712622576 జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి రాజు నెంబరును సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఖోఖో శిక్షకులు మహెబుబ్, ఆత్మకూరు తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్ల బిగిస్తే ఊరుకోం..

**– ప్రజా సంఘాల నాయకులు – ఆలూరు విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ధర్నా**

**ఆలూరు, ఆగస్టు05, ప్రభాతవార్త;** ప్రజల ఇళ్లకు స్మార్ట్ మీటర్లను బిగిస్తే ఊరుకోబోమని ప్రజా సంఘాల నాయకులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, సీఐటీయూ జిల్లా నాయకులు కె.పి.నారాయణస్వామి, డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శి మైనా, గోవర్ధన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆలూరు పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా ఆలూరు విద్యుత్‌శాఖ కార్యాలయానికి చేరుకుని ధర్నా చేపట్టారు. విద్యుత్‌శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించబోమని, విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పి నేడు మాట తప్పిందన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై పెనుభారం పడనుందన్నారు. ఇప్పటికే పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లను తొలగించి, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఈరన్న, పరమేష్‌గౌడ్, గోపాల్, ఐద్వా నాయకురాలు రత్నమ్మ, షేకన్‌బీ, గౌసియా, రాధ, స్వాతి, హమాలీ సంఘం నాయకులు నాగరాజు, వీరేష్, పంచాయతీ కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు శీను, సుంకన్న పాల్గొన్నారు.



## పనిభారం ఎక్కువ.. వేతనం తక్కువ..

**– నిలిపివేసిన ఆన్‌లైన్ సేవలు**

**చాగలమర్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**



అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారం పెంచి వేతనం తక్కువ ఇస్తున్నారని దీంతో పాటు ఆన్‌లైన్‌సేవలు ఎక్కువ కావడంతో పలు ఇబ్బందులు పడుతున్నామని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్లు అండ్ హెల్పర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్‌రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రస్తుత ఆన్‌లైన్‌సేవలు నిలిపివేసి పనిచేయని చరవాణిలు ఐసిడిఎస్ కార్యాలయానికి అప్పగించడం జరిగిందన్నారు. చాలి చాలని వేతనంతో బ్రతుకు బారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు అనేక యాప్‌లను ప్రవేశపెట్టి అనారోగ్యానికి గురిచేస్తున్నారని ఆమె అవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశాఖకు సంబంధించిన నమోదు ప్రక్రియ తమకు అప్పగించడం ఎంతవరకు సబబు కాదన్నారు. గతంలో ఆరోగ్య ఆశాకార్యకర్తలు చేసే పనిని తమకు అప్పగించారని విమర్శించారు. పోషం ట్రాకర్ బాలసంజీవిని యాప్‌లలో లబ్దిదారుల వివరాలు తాత్కాలికంగా నిలిపివేశామన్నారు ప్రభుత్వం కార్యకర్తలకు ఇచ్చిన చరవాణిలు, సర్వర్ ఇంటర్నెట్‌లు పనిచేయక మూలనపడ్డాయని డేటా రాకపోవడంతో చాల మంది కొత్తచరవాణిలు ఉపయోగిస్తున్నారన్నారు. అవికూడ సహకరించకపోవడంతో కొత్త చరవాణిలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించి పోషణ ట్రాకర్ బాలసంజీవిని కిశోర్ వికాస్ మిషన్ వాత్సల్య సఖీయాప్‌లో నిరంతరం డేటాను నమోదుచేయాల్సి ఉందని ప్రభుత్వం అంగన్‌వాడీలను గుర్తించి రూ.26వేతనంతో పాటు గ్రాడ్యువిటి తదితర సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లు పైకి బిగించండి మహాప్రభో

**– పిల్లలకు కూడ అందేవిధంగా విద్యుత్**

**చాగలమర్రి, ఆగస్టు 07: ప్రభాతవార్త:** మండలంలోని కలగొట్ల పల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్ పిల్లలకు చేతులకు అందేవిధంగా ఉందని వాటిని పైకి బిగించండి మహాప్రభో అంటూ ఎస్సీ కాలనీ ప్రజలు విద్యుత్‌శాఖాధికారులను కోరారు, ఎస్సీ కాలనీ వాసులు తెలిపిన వివరాల మేరకు కాలనీలో విద్యుత్ లైన్ ఉండే కరెంటు స్థంబాలు దూరంగా ఉండడంతో మధ్యలో వైర్లు సాగి పిల్లలకు అందేవిధంగా ప్రమాదకరంగా మారాయని ఈవిషయంపై స్థానిక విద్యుత్ ఏఈకి రెండు నెలల నుండి మొరపెట్టుకున్నా స్పందించడం లేదని వాపోయారు. ఈవిషయంపై నంద్యాలలో డిజీఆర్ఎస్ఆర్‌కు కూడ నెలకింద ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినా కూడ ఏవరు స్పందించడం లేదని ఏదైనా ప్రమాదం జరిగితే విద్యుత్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిమధ్యలో ఒకపోల్ బిగించి వైర్లు పైకిబింగించాల్సిందిగా చేతులెత్తి నమస్కరిస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు.



## విద్యుత్ చార్జీల నిలువు "దోపిడి" ఆపాలి..!

**నందికొట్కూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** విద్యుత్ చార్జీల నిలువు దోపిడి ఆపాలని ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక విద్యుత్ ఏడిఏ కార్యాలయం వద్ద సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం, కెయుపిఎస్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో టి.గోపాలకృష్ణ అధ్యతన ధర్నా చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే గత వైసిపి అయిదు సంవత్సరాలలో తొమ్మిది సార్లు 32 వే కోట్ల విద్యుత్ చార్జీలు పెంచగా నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో 2787 కోట్లు ప్రజలపై భారం మోపిందని వారు ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను బిగించబోతున్నారని, స్మార్ట్ మీటర్ల ఖర్చును కూడా ప్రజలపై వేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటిఐన ఇచ్చిన మాటకు కట్టుబడకపోతే ఆంధోళన ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్‌బాష, బాబు, ఆర్.జయరాం, వెంకటేశ్వర్లు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థికంగా వృద్ధి చెందినవారు దిగువ స్థాయిలో ఉన్న వారిని దత్తత తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో ఆర్థికంగా వృద్ధి చెందినవారు దిగువస్థాయిలో ఉన్న వారిని దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అన్నారు. మంగళవారం పి4లో భాగంగా...బంగారు కుటుంబంలోని విద్యార్థికి రూ.50 వేల చెక్కును ప్రభుత్వ ఉపాధ్యాయ మార్గదర్శకులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ స్వచ ఛంగా ముందుకు వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయ మార్గదర్శకులను కలెక్టర్ అభినంధిం చారు. పి4లో పథకం అమలులో భాగంగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం క్రాంతి నగర్‌కు చెందిన పేద బంగారు కుటుంబంలోని విద్యార్థి ఎం.రోహాన్ సాయి వార్షిక హాస్టల్ ఫీజు నిమిత్తం 50 వేలు ఆర్థిక సమాయం అందజేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులైన మార్గదర్శకుల



దాతృత్వం అభినంధనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ చాంబర్‌లలో ఆర్థిక సహాయ చెక్కును తల్లిదండ్రుల సమక్షంలో కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. బొమ్మల సత్రం క్రాంతినగర్ కు చెందిన మారెళ్ళ రమేష్‌నాయుడు మారెళ్ళ లక్ష్మి దంపతులకు ఇద్దరు పిల్లలు. రమేష్‌నాయుడు పక్షవాతంతో ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్నారు. వీరి పెద్ద కుమారుదు మారెళ్ళ రోహాన్ సాయి కష్టపడి చదివి పాలిటెక్నిక్ డిప్లొమాలో 94శాతం సాధించాడు. 2025 ఎంసెట్‌లో ఉత్తీర్ణతత పొంది విజయనగరం ఎంవిజీఆర్ ఇంజనీరింగ్ కాలేజిలో ఉచిత సీటు సాధించాడు. అయితే అక్కడ హాస్టల్‌లో ఉండడానికి ఆర్థిథక ఇబ్బంది ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న క్రాంతినగర్‌కు చెందిన దంపతులు కె.సాంబశివుడు,కె.శివకుమార్,ప్యాపిలి మండలం నేరేడుచర్ల గ్రామం ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు గా మరియు పాణ్యం మండలం మద్దూరులో గ్రామంలో ఉపాధ్యాయురాలు పని చేస్తున్నారు. బాగా చదువుతున్న విద్యార్థిని ప్రోత్సాహించడానికి మరియు ఆకుటుంబాన్ని దత్తత తీసుకోవడానికి ఇద్దరు ప్రభుత్వ టీచర్లు మార్గదర్శకులుగా స్వచ్ఛంధంగా ముందు వచ్చి ఆర్థిక సహాయం చేయడం పట్ల కలెక్టర్ అభినంధించారు.

# రాష్ట్ర స్థాయిలో యుగంధర్ రెడ్డి కీలక పాత్ర

**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశీస్సులతో ముందడుగు**

**ఆత్మకూరు, ఆగస్టు 04 ప్రభాత వార్త :** రాష్ట్ర రాజకీయాల్లో శ్రీశైలం నియోజవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, యువనేత వై.యుగంధర్ రెడ్డి కీలక పాత్ర వహిస్తున్నారు. శ్రీశైల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి చేదోడు వాతోడుగా ఉంటూ.. ముందడుగు వేస్తున్నారు. అంకుటిత దీక్ష, క్రమశిక్షణ, ధృఢమైన సంకల్పంతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ.. అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారు. నెలలో 20 రోజులకు పైనే రాజధాని అమరావతిలో మకాం వేస్తూ నియోజవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల ఫైల్స్, నిధుల మంజూరు తదితర వాటిలో అధికారులతో తస్తంభాలు ఏర్పాటు చేసుకొని విజయవంతంగా పూర్తి చేయిస్తున్నారు. అంతేకాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి యువతేజం పెంపొందించేందుకు పెద్దఎత్తున యువతను ప్రోత్సహిస్తున్నారు. అందుకు నిదర్శనమే ఇటీవలే కాలంలో వెలగపూడిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ తో అప్యాయంగా జరిగిన ముఖాముఖి సమావేశమే నిదర్శనం. క్రమశిక్షణ, పట్టుదల, నమ్మకస్తుడైన యుగంధర్ రెడ్డికి త్వరలోనే రాష్ట్ర స్థాయిలో క్రియాశీలక పదవి వరించనుందనే ఊహాగానాలకు మంత్రి నారా లోకేష్ తో జరిగిన మరింత బలాన్ని



చేకూరించింది. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చిన యుగంధర్ రెడ్డి అనాటి నుంచి నేటి వరకు ఎన్ని ఒడి దుడుకులు ఏదైనా ప్రత్యర్థులకు లొంగక నిజమైన నమ్మకస్తుడిగా నియోజకవర్గంలో రాణిస్తూ వస్తున్నారు. పార్టీ బలోపేతానికి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాలను పాటిస్తే ప్రతి కార్యకర్తకు తప్పక గొప్ప స్థానం లభిస్తుందన్న దానికి ఇదే నిదర్శనం అన్నారు. టిడిపి యువనాయకుడు నారా లోకేష్ అడుగుజాడల్లో.. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశీస్సులతో రాష్ట్రంలో మరింత క్రియాశీలక పాత్ర పోషించనున్నారు.

# దేశాయ్ చెరువులో జలహారతి..



**నందవరం, ఆగస్టు 5, ప్రభాతవార్తః** మండల పరిధిలోని హాలహర్విదేశాయి చెరువులు స్థానిక ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి జలహారతి ఇచ్చారు.ముందుగా పురోహితులతో గంగాపూజ, పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేశాయ్ చెరువులో ఉన్నటువంటి తూము ద్వారా రైతులకు నీటిని విడుదల చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రైతులకు ఆగష్టు 2న కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు మొత్తం రూ.7 వేలు రైతులకు పిఎం కిసాన ద్వారా అందించడం జరిగిందన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ యొక్క ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎల్ఎల్‌సి డిఈ విద్యాసాగర్, ప్రాథమిక సహకార సొసైటి చైర్మన్ బి గోపాల్, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షులు వీరన్న గౌడ్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్, మండల అధ్యక్షులు ఖాసింవలి, ఎల్ఎల్‌సి ఏఈ మణికంఠ, వర్కుఇన్‌స్పెక్టర్ నాగేష్, లస్కర్ షేక్షావలి, ధర్మపురం బొట్టుస్వామి, చంద్రశేఖర్, ముగతి డైనమిక్ లీడర్ భార్గవ్‌రెడ్డి, కొండారెడ్డి, అర్జున్, కడబూర్, ఎం ఈరన్న, హాలహర్వి టిడిపి గ్రామ అధ్యక్షుడు ఎర్రన ్న, డీలర్ రాగప్ప, బి గోవిందు, నాగరాజు, హరికృష్ణ, చాపల ఉరుకుంద, కడుపు రంగన్న, దావీదు, విద్యాసాగర్, నాగలదిన్నె కిశోర్, సుధీర్‌కుమార్, జబ్బార్, మిట్టసోమాపురం వీరేష్, జగ్గాపురం నరసింహులు, రుద్రముని తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు.. పరిష్కరించండి

**: కొత్త అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి**

**: సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా..**



**కర్నూలు, ఆగస్టు 05 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అక్రిడిటేషన్ మంజూరులో అసంబద్ధమైన నిర్ణయాలు, నిబంధనలు విధించడం వల్ల 23 వేల నుంచి 9 వేలకు అక్రిడిటేషన్లు కుదించడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వస్తే అందరికీ అక్రిడిటేషన్లు ఇస్తామని కూటమి పార్టీల నేతలు చెప్పారన్నారు. అయితే ఏడాదిన్నర దాటిన ఇంతవరకు కొత్త అక్రిడిటేషన్ల ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. మూడునెలలకు ఒక్క సారి పొడిగిస్తూ పోతూనే ఉన్నారన్నారు. దీంతో చాలా జర్నలిస్టులు హెల్త్ కార్డు అవకాశం కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి అక్రిడిటేషన్లు రెన్యువల్ చేయకుండా కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తామని మానిఫెస్టో లో పెట్టారని, ఎన్నికల ముందు హడావిడి చేయకుండా ముందుగానే అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రద్దు చేయబడిన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, బీహార్ రాష్ట్రాల తరహాలో సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిల్లాల వారీగా త్రైపాక్షిక కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టు యూనియన్లకు కు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను సీఎం, మంత్రుల దృష్టికీ పలుమార్లు తీసుకెళ్లినా ఇంతవరకు స్పందన లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులుగౌరవ సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, చిరంజీవి, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు ధరణి కిషోర్, ఖలీల్, హుస్సేన్, మస్తాన్, ప్రకాష్, నాగేశ్వరరావు, రామయ్య, అశోక్ గౌడ్, మోహన్, ఇంతియాజ్, రాజశేఖర్, మల్లికార్జున, మంజు, రంగన్న, సుధాకర్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్, నాయకులు రఫీ, అంజి, వీడియో జర్నలిస్టులు చంద్ర శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో అతలాకుతలమైన కపటి గ్రామం

**: కపటి వంక పొంగిపొర్లడంతో ఇళ్లల్లోకి చేరిన వరద నీరు**

**: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ కపటి గ్రామంలో పర్యటన**



**ఆదోని రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లో ఈరోజు కురిసిన భారీ వర్షానికి ఆదోని మండలంలోని కమిటీ గ్రామము అతలాకుతలం అయింది. చాలామంది ఇళ్లల్లో నీళ్ల చేరడం వలన బియ్యము మిగతా నిత్యవసర సరుకులు తడచి పోవడం జరిగింది డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. బాధితులను ఓదారిస్తూ తప్పకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని వాళ్ళకి చెప్పడం జరిగింది. అదేవిధంగా వంకను కూడా తొందర్లోనే క్లీన్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్ పి టి సి మురళి కమిటీ సర్పంచ్ ప్రశాంత్ మహదేవ రాఘవరెడ్డి లక్ష్మీనారాయణ జగదీష్ తుకారాం గ్రామ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ మఠంలో సినీ నటుడు సాయికుమార్

**– ఘన స్వాగతం పలికిన శ్రీ మఠం అధికారులు**



**మంత్రాలయ, ఆగస్టు 05, ప్రభాతవార్త;** ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం మంగళవారం సినీ నటుడు సాయికుమార్ విచ్చేశారు. ఆయన శ్రీ మఠం కారిడార్‌కు చేరుకోగానే ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ పీఆర్వో హోన్నాళ్లి వ్యాసరాజ్ ఆచార్ శ్రీ మఠం సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మహా మంగలహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామిజీ వీఐపీ శేష వస్త్రం కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీంఠధిపతి పూర్వాశ్రమ కుమారుడు అప్రమేయ ఆచార్, క్రిష్ణాస్వామి, శ్రీ మఠం ద్వారపాలకులు అనంతస్వామి, ప్రకాష్ స్వామి, పవన్‌స్వామి, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్, కానిస్టేబుల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ని తొలి దశలో గుర్తిస్తే నివారించవచ్చు




**కర్నూల్ హాస్పిటల్ జూలై 5 ప్రభాతవార్త :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలోని స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి లో అసంక్రమిక వ్యాధుల ఎన్‌సిడి 4. వీ క్యాన్సర్ వ్యాధిపై సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే స్త్రీ వ్యాధి నిపుణులకు మరియు దంత వైద్య నిపుణులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించినారు. .అనంతరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్.చిట్టినరసమ్మ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం వలన ఈ వ్యాధిబారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు.క్యాన్సర్ ను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నియంత్రించ వచ్చునని అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ . వెంకటేశ్వర్లు మాట్లాడు తూమారిన జీవన శైలి ,ఆహారపు అలవాట్లు,తగిన శరీరక శ్రమ లేకపోవడం కారణంగా రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు, ప్రస్తుత సమాజంలో మనిషియాంత్రిక జీవనానికి అలవాటు పడుతున్న పరిస్థితుల్లో శారీరక,మానసిక ఒత్తిల కారణంగా అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారుక్యాన్సర్ డైరెక్టర్ డాక్టర్.ప్రకాష్ గారు మాట్లాడుతూ క్యాన్సర్ వచ్చేది ఒక వ్యక్తికే అయినా కుటుంబాన్నంత బాధిస్తుందని తెలిపారు.క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నవారిని కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రికి ప్రతి మంగళవారం,గురువారం ఓపి నంబర్ 222కు రేఫర్ చేసే ముందు హెచ్ఐవి,హెపటైటీస్ -బి,సి పరీక్షలు కూడా చేసి పంపాలని తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్..శాంతికళ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ఎన్నో అపోహాలు ఉన్నాయని,వాటన్నింటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించినారు. మానవ శరీరంలో గోళ్ళకు, వెంట్రుకలకు తప్ప మిగిలిన అన్నీ భాగాలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని తెలిపారు. శరీరంలో ఉండే కణజాలం తన రూపాన్ని మార్చుకొని విస్తృతంగా పెరగడాన్ని క్యాన్సర్ అని అంటారు,శరీరంలో ఏభాగానికైనా క్యాన్సర్ రావచ్చునని అన్నారు, అనంతరం హెచ్‌ఓడి లు డాక్టర్.సుధారాణి సింథీయ శుభప్రద క్యాన్సర్ వ్యాధిపై సూచనలు చేశారు..

ఈ కార్యక్రమంలోఅసంక్రమిక వ్యాధుల పర్యవేక్షణ అధికారి. డాక్టర్. మహేశ్వర్ ప్రసాద్,వైద్యులు వెంకట సుబ్బ నాగరాజు ,డాక్టర్,సాయి మాధురి,డాక్టర్.బిందు మాధవి,డాక్టర్.వంశీకృష్ణ,డాక్టర్.శివప్రసాద్,డాక్టర్.సం దీప్ రెడ్డి,డాక్టర్.మోహన కృష్ణ డాక్టర్.విజయ భాస్కర్,డాక్టర్,మంజుషా,డాక్టర్,శైలేశ్ మరియు ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్,ఎన్‌సిడి ఎపిడమలజిస్ట్ వేణుగోపాల్,ఆర్‌కేఎస్‌కే కన్సల్టెంట్ మల్లికార్జున, ఫైనాన్స్ కన్సల్టెంట్ అరుణ మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డిని పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**– త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు**



**ఆదోనిలీగల్, ఆగస్టు05, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎస్.గోపాల్‌రెడ్డి సెల్యులైటిస్, తుంటి శస్త్ర చికిత్స చేయించుకుని అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఆదిత్య నర్సింగ్ హోం డాక్టర్ శ్రీనివాసులు గోపాల్‌రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, సకాలంలో వైద్యం చేయించుకోవాలన్నారు. తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. గోపాల్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. వీరి వెంట నాయకులు ఎర్రిస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో.. భవిష్యత్ అంధకారం

**– విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి**

**– ఎస్ఐ నాగార్జునరెడ్డి పిలుపు**





**గడివేముల, ఆగస్టు05, ప్రభాతవార్త;** మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అంధకారమవతుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గడివేములలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. పిల్లలది చదువుకునే వయస్సు అని, వారు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. చెడు మార్గంలో నడవరాదన్నారు. ఒక వ్యక్తి మందు తాగితేనే ఇంట్లో కుటుంబ సభ్యులను గానీ, ఇంటి పక్కల వారిని బయటి వారిని ఎంత వేధిస్తారో ఇబ్బంది పెడుతున్నారో తెలిపారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలయితే జీవితం అంధకారంగా మారుతుందన్నారు. వీటి వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైనా మాదక ద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1972కు గానీ, వాట్సాప్ నంబర్ 8977781972కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వివరాలు తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అసుపత్రుల్లో మెరుగైన ప్రమానాలు పాటించండి

**నంద్యాల,ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి** ంప్రభుత్వం అసుపత్రుల్లో మెరుగైన ప్రమాణాలు పాటించి కేంద్ర ప్రభుత్వంమ అందచేస్తున్న ప్రోత్సాహకాలను పొందాలని జిల్లా కలెక్టరు రాజకుమారి వైద్యాదికారులను అదేశించారు. మంగళవారము కలెక్టరేట్‌లోనివీడియో కాన్ఫరెన్సు హాలులో డిస్ట్రక్ట్ క్వాలిటి అస్యూరెన్సు కమిటి సమావేశముయ నిర్వహించారు.

ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ జాతీయ స్థాయి సర్టిపికెషన్ కార్యక్రమానికి గాను కేంద్ర ప్రభుత్వం జిల్లాలో ప్రభుత్వం అసుపత్రుల్లో ఉ్త మ మ్రానాలు పాటించిన 57 ఉత్తమ ప్రమాణాలు పాటించినఅసుపత్రులను ఎంపిక చేయడము జరిగిందన్నారు. ఈ అసుపత్రుల్లో మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించినందుకు ప్రోత్సాహకాల రూపములో సంవత్సరానికి మూడు లక్షల ప్రకారము మూడు సంవత్సరాలు అంద చేస్తుందని చెప్పారు.

**అగస్టు 12న కోవెలకుంట్ల మోగా జాబ్ మేళ**




ఈనెల 12వ తేదిన కోవెలకుంట్ల ప్రభుత్వం జూనియర్‌కాలేజీలో మెగా జాబ్ మేళ కార్యక్రమము నిర్వహిస్తునట్లు కలెక్టరు రాజకుమారి చెప్పారు. ఈ మేళలో 10 ప్రవేటు కంపెనీలు పాల్గొంటాయన్నారు. 5వ తరతగి నుండి పిజి వరకు చదివిన వారికి ప్రాదాన్య కల్పించడము జరుగుతుందని చెప్పారు. ఉత్పాదకత సేవారంగల్లోని35యూనిట్లకూ 121.44 లుఉత్పాదకత సేవారంగలోని 35కయూనిట్లకు మొత్తం రూ 121.44లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేయడము జరిగిందని కలెక్టరురాజకుమారి చెప్పారు. కలెక్టరు మాట్లాడుతూ చిన్న మద్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి రాయితీ పావలా వడ్డి విద్యుత్ సెల్ టాక్స్ తదితరాలతో రాయితీ ప్రయోజనాలు కల్పిస్తోందని కలెక్టరు చెప్పారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోండి

**– మండపాలకు అనుమతులు తప్పనిసరి**

**– రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి**

**ఆళ్లగడ్డ, ఆగష్టు 5, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రానున్న వినయచవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రూరల్ సిఐ దాది మురళీదర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీగణేష్ ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో జరుపు కునేందుకు పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రూరల్ పరిధిలోని చాగలమర్రి, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల్లో ఈనెల 27 ఉత్సవాలు ప్రారంభమై 29న నిమజ్జనంతో ముగుస్తాయన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ శాఖ నియమ నిబంధనలు వివరించడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవంలో ఎలాంటి అపసృతులకు తావు లేకుండా గట్టి చర్యలుంటయాన్నారు. అలాగే గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఊరేగింపు రోజున డిజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలీస్‌శాఖ నియమనిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# స్వాతంత్ర్య వేడుకలకు.. హాలహర్వి సర్పంచ్‌కు ఆహ్వానం

**- ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికైన సర్పంచ్ మల్లికార్జున**

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**హాలహర్వి, ఆగస్టు 05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వి సర్పంచ్ మల్లికార్జునకు కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం వచ్చింది. ఈనెల 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున పాల్గొననున్నారు. హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున 2022లో సర్పంచుగా ఎన్నికయ్యారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారం, వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు ఇంకుడు గుంతలు, పంపింగ్ మోటార్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు వృథా చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో విద్యుత్ సౌకర్యం, పాఠశాలలో అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేసి సర్పంచ్ మల్లికార్జున ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ మల్లికార్జున చేసిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది. దీంతో హాలహర్వి గ్రామ ప్రజలు సర్పంచ్ మల్లికార్జునను అభినందించారు.

